కర్నాటక ప్రభుత్వం

# పసిడి తెలుగు

## అభ్యాస సహిత పాఠ్యపుస్తకం

# 4

భాగం - 2

# నాల్గవ తరగతి

**Fourth Standard**

**Telugu First Language**

పరిష్కృత ప్రతి

**(Revised)**

@KTBS
NOT TO BE REPUBLISHED

**KARNATAKA TEXT BOOK SOCIETY (R.)**
6th Cross, Malleshwaram
Bangalore - 560 003.

## విషయ సూచిక


| క్రమసంఖ్య | పాఠం పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| 10 | తెలివైన గాడిద (గేయం) | 1 |
| 11 | తెనాలి రామలింగడు (సంభాషణ) | 5 |
| 12 | లేఖ | 11 |
| 13 | మన పండుగలు (గేయం) | 14 |
| 14 | సంఘ సేవ | 17 |
| 15 | వీరవనిత చెన్నమ్మ | 22 |
| 16 | సాహస బాలుడు | 26 |
| 17 | భవిష్యత్తు నేతలం (గేయం) | 30 |
| 18 | శిబిచక్రవర్తి - పావురం (సంభాషణ) | 34 |
| 19 | మంచి మిత్రులు | 40 |
|  | పద సంపద | 45 |


U5N5G8

@KTBS NOT TO BE REPUBLISHED

# 10. తెలివైన గాడిద



తిండి కోసమొక నక్క
అడవంతా తిరిగింది
తిరిగి తిరిగి అలసిపోయి
నీరసించి పోయింది.

గాడిదొకటి గమనించక
నక్క వద్ద కెళ్ళింది
తప్పుకునే దారిలేక
తనలో చింతించింది.

కుంటినడక నడిచింది
నక్క ముందు నిలిచింది
'చిక్కిందీ గాడిద' అని
నక్క లోన మురిసింది.

కుంటి గాడిదా నిన్నొక
పంటి కింద నమిలేస్తా
అంటూ పలికింది నక్క
ఆవురావురంటు నోరు తెరచి

''నక్కగారూ, నక్కగారూ
చిక్కు ఒక్కటి ఉందండి''
అని గాడిద పలికింది
''చిక్కు ఏమిట''ంది నక్క

@KTBS NOT TO BE REPUBLISHED

''వెనుక కాలిలో దిగింది
ఇనుపమేకు లోతుగా
''నన్ను తినే వేళలోన
గుచ్చుకుంటే బాధ కదా!''

''కనుక కాస్త ఆగండి
ఇనుపమేకు తీయండి''
''సరే'' అంటూ మురిసి నక్క
మేకు తీయ బోయింది.



వెనుక కాలిలో నక్క
వెతికి వెతికి చూసింది
'ఇదే అదను' అని గాడిద
కాలు చాచి తన్నింది.

దభేలు మని ఎగిరి పడి
లబోదిబో మంది నక్క
'ఇదే నీకు శాస్తి' అంది
గర్వంగా గాడిద.

## అభ్యాసాలు

**1. కొత్త పదాలు.**

| | | | | |
|---|---|---|---|---|
| అడవి | చింత | చిరునవ్వు | కుంటినడక | మురిసింది |
| చిక్కు | అదను | లబోదిబో | శాస్తి | గర్వం |

**2. కఠిన పదాలకు అర్థాలు.**

చింత = బాధ
మురిసింది = సంతోషపడింది
వేళ = సమయం
చిక్కు = సమస్య
అదను = సరైన సమయం
శాస్తి = శిక్ష

NOT TO BE REPUBLISHED

3. **కింది పదాలను సరైన పదాలతో నింపండి.**

1. తిండి కోసమొక నక్క ................... తిరిగింది.
2. ................... దారి లేక తనలో చింతించింది.
3. కుంటి ................... నిన్నొక ................... కింద నమిలేస్తా
4. నన్ను తినే ................... ................... బాధ కదా!
5. ................... అని గాడిద కాలు చాచి తన్నింది.
6. ................... మని ఎగిరి పడి ................... మంది నక్క.

4. **కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. నక్క దేనికోసం తిరిగింది?
2. గాడిద ఎవరి దగ్గర కెళ్ళింది ?
3. గాడిద ఎలా నడిచింది ?
4. గాడిద వెనుక కాలిలో ఏమి దిగిందని చెప్పింది ?
5. ఈ కథవల్ల మీరు ఏమి నీతి తెలుసుకున్నారు ?

5. **కింది పదాలను సొంత వాక్యాల్లో రాయండి.**

1. నీరసించు -
2. కుంటినడక -
3. ఆవురావురంటు -
4. లబోదిబో -
5. చింతించు -

NOT TO BE REPUBLISHED @KTBS

**6. జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
| 1. నక్క | గడ్డి |
| 2. ఆవు | ఆకులు |
| 3. ఏనుగు | బరువు |
| 4. గాడిద | మాంసం |

**7. సరి / తప్పులను గుర్తించండి.**

1. తిండికోసం నక్క ఊరంతా తిరిగింది ( )
2. గాడిద కుంటి నడక నడిచింది ( )
3. గాడిద ముందు కాలిలో మేకు దిగింది ( )
4. గాడిద నక్కను కాలు చాచి తన్నింది ( )

**8. విద్యార్థులచే పాఠ్య గేయాన్ని అభినయం చేయించండి.**

**9. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

కుంటి నడక నడిచింది

................................

................................

................................ మురిసింది.

**10. గుంపునకు చెందని వాటిని, గుర్తించండి.**

| | | | |
|---|---|---|---|
| పులి | సింహం | ఆవు | ఏనుగు |
| గాడిద | గుర్రం | ఎద్దు | నెమలి |

❖❖❖❖❖

©KTBS NOT TO BE REPUBLISHED

# 11. తెనాలి రామలింగడు

(తెనాలి రామలింగ కవి చేస్తున్న విచిత్రమైన పనులు చూసి శ్రీకృష్ణదేవరాయలకు కోపమొచ్చింది. రాయలు వికటకవిని శిక్షించాలనుకున్నాడు. చక్రవర్తి భువనవిజయ మంటపంలో కొలువు తీరివున్నాడు)

రాయలు : సేనాపతి! భటులతో కలిసి రామలింగ కవిని ఊరి బయటకు తీసుకొనిపోయి, గొయ్యి త్రవ్వి తలమాత్రం కనపడేలా గోతిలో పూడ్చి, ఏనుగులతో తొక్కించండి. ఇది నా ఆజ్ఞ.



భటులు : (రామలింగని ఊరిబయటకు తీసుకొనిపోయి తల మాత్రం కనపడేలా పూడ్చిపెట్టారు.) సేనాపతిగారూ ఇప్పుడేం చేయాలి?

సేనాపతి : వెళ్దాం పదండి, గజశాలకు వెళ్ళి ఏనుగులను తీసుకొద్దాం!

గూని చాకలి : (దారిలో వెళ్ళూతూ గొంతుదాకా పూడ్చి పెట్టబడ్డ రామలింగని చూసి) బాబూ మీరెవరు ! మిమ్మల్ని ఇలా కంఠందాకా ఎందుకు పూడ్చిపెట్టారు ?

రామలింగడు : ఓ చాకలీ! నేను చాలాకాలం నుంచి గూనివల్ల ఎంతో బాధపడుతున్నాను. వైద్యుణ్ణి సంప్రదించాను. ఆయన ఈ

© KTBS NOT TO BE REPUBLISHED

విధంగా చేస్తే గూని పోతుందని చెప్పాడు. అందువల్ల ఇలా చేయించుకొన్నాను.

చాకలి : నేను కూడా గూనివల్ల విపరీతంగా బాధపడుతున్నాను, బాబూ. నేను కూడా మీలాగా చేయించుకుంటాను.

రామలింగడు : సరే నన్ను బయటికి తియ్యి.

చాకలి : (రామలింగని బయటకు తీసి) అయ్యబాబోయ్! మీ గూని పోయింది. నేను కూడా ఆ గోతిలో నిలుచుకొంటాను. దయచేసి మీరు నన్ను గోతిలో గొంతుదాకా పూడ్చిపెట్టి పుణ్యం కట్టుకోండి.

రామలింగడు : అంతకంటేనా చాకలీ! ఇదిగో మట్టి పోస్తున్నాను. నేను రేపు మళ్ళీవచ్చి నిన్ను గోతిలోంచి బయటకు తీస్తాను. నీ గూని కాస్తా మటు మాయమయిపోతుంది. (రామలింగడు పోయిన తరువాత భటులు ఏనుగుల్ని తీసుకుని వస్తారు).



సేనాపతి : 'ఓరీ నీవెవరు' ? ఈ గోతిలోని మనిషి ఏమయ్యాడు?

చాకలి : బాబూ! నేను రాజుగారి చాకలిని. (జరిగిన విషయం వివరిస్తాడు)

సేనాపతి : చాకలీ! రామలింగడు నీకు మోసం చేశాడు. పోనీలే మా భటులు నిన్ను బయటకు తీస్తారు, ఇంటికి వెళ్ళు.

NOT TO BE REPUBLISHED © KTBS

రామలింగడు : (మరుసటిరోజు) మహారాజా! నమస్కారం. సభాసభ్యులందరికీ వందనాలు.



రాయలు : (ఆశ్చర్యంతో) ''ఓ రామలింగ కవీ! నిన్ను ఏనుగులతో తొక్కించి చంపమని సేనాపతిని ఆజ్ఞాపించానుగదా?'' మరలా నీవెలా రాగలిగావు?

రామలింగడు : మహారాజా! దారిలో వెళ్తున్న గూని చాకలి నన్ను రక్షించాడు. (జరిగిన కథ పూస గుచ్చినట్లు వివరించాడు.)

రాయలు : భళా! రామలింగా! భళా! నీ తెలివి తేటలు అమోఘం. నీ చాతుర్యానికి మేమెంతో సంతోషించాం. ఈ రత్నహారాన్ని మీకు బహుమానంగా ప్రసాదిస్తున్నాం.

రామలింగడు : ధన్యవాదాలు మహారాజా! ధన్యవాదాలు!

(రామలింగడు 'భువనవిజయం' నుంచి వెళ్ళిపోతాడు).

@KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| ఆజ్ఞ | = | ఉత్తరువు, శాసించు |
| గజశాల | = | ఏనుగులు ఉండే స్థలం |
| సంప్రదించుట | = | సలహా పొందుట |
| విపరీతంగా | = | ఎక్కువగా |
| అమోఘం | = | సాటి లేనిది |
| చాతుర్యం | = | నేర్పు. |

**2. కింది పదాలను గట్టిగా చదవండి.**

| | | | |
|---|---|---|---|
| శ్రీకృష్ణదేవరాయలు | సేనాపతి | భటులు | గజశాల |
| పుణ్యం కట్టుకొండి | పూడ్చిపెట్టారు | తొక్కించండి | కంఠం |
| తెనాలిరామలింగ కవి | నమస్కారం | ధన్యవాదాలు | అమోఘం |
| రత్నహారం. | | | |

**3. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. రామలింగడు ఎవరి ఆస్థానంలో ఉండేవాడు ?
2. రాయలు రామలింగ కవిని ఎక్కడ పూడ్చిపెట్టమన్నారు ?
3. రాయలు రామలింగన్ని వేటితో తొక్కించమన్నారు ?
4. రామలింగడు చాకలితో తనకు ఏముందని చెప్పాడు ?
5. రామలింగన్ని గోతి నుంచి ఎవరు కాపాడారు ?
6. రామలింగడు ఎవర్ని మోసం చేసాడు ?
7. రాయలు రామలింగనికి ఏమి బహుమతి ఇచ్చారు ?

©KTBS NOT TO BE REPUBLISHED

**4. కింది ఖాళీలను నింపండి.**

1. రాయలకు రామలింగకవి చేస్తున్న ........................ చూచి కోపం వచ్చింది.
2. భటులు గొయ్యి తవ్వి రామలింగని ........................ మాత్రం కనపడేలా మట్టితో పూడ్చారు.
3. నేను ........................ వల్ల విపరీతంగా బాధపడుతున్నాను.
4. రాయలు ........................ బహుమతిగా ఇచ్చారు.

@KTBS NOT TO BE REPUBLISHED

**5. కింది వాక్యాలు ఒప్పుగా ఉంటే (✓) గుర్తు, తప్పుగా ఉంటే (×) గుర్తు పెట్టండి.**

1. రాయల ఆస్థానంలో రామలింగ కవి ఉండేవాడు ( )
2. రాయలు రామలింగకవిని ఏనుగులతో తొక్కించమని ఆజ్ఞాపించారు ( )
3. రామలింగన్ని ఊరి మధ్యలో పూడ్చిపెట్టారు ( )
4. రాయలు రామలింగనికి రత్నహారం బహుమతిగా ఇచ్చారు ( )

**6. కింది పదాలను వాడి సొంత వాక్యాల్లో రాయండి.**

1. కోపం 2. ఆజ్ఞ 3. కంఠం 4. సంప్రదించుట
5. పూసగుచ్చినట్లు 6. తెలివి తేటలు 7. అమోఘం

**7. కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

1. కోపం ×
2. బయట ×
3. పుణ్యం ×
4. మంచి ×

**8. జంట పదాలు రాయండి.**

మాదిరి: కోపతాపాలు

1. ఊరూ ..............
2. ఇంటా ..............
3. నుయ్యి ..............
4. పాపం ..............
5. తెలివి ..............

**9. ఉపాధ్యాయులకు సూచనలు.**

పిల్లలకు తెనాలిరామలింగ కవి కథలను మరికొన్ని చెప్పండి, అలాగే అక్బరు బీర్బల్ కథలు కూడా వినిపించండి.

✤✤✤✤✤

@KTBS NOT TO BE REPUBLISHED



# 12. లేఖ

A3I9Q9

స్థలం :
తేది :

ప్రియమైన రమ్యకు,

నేను క్షేమం. నీవూ క్షేమమని తలుస్తాను. నేను బాగా చదువుతున్నాను. మేము దసరా సెలవుల్లో మైసూరుకు విహారయాత్రకు వెళ్ళాం. అక్కడ ఎన్నోకొత్త ప్రదేశాల్ని చూశాం. రాజభవనం, బృందావనగార్డన్, వస్తుప్రదర్శన శాల, జయచామరాజేంద్ర జంతు ప్రదర్శనశాల చాలా బాగున్నాయి. జంతు ప్రదర్శనశాలలో రకరకాల జంతువులు, అరుదైన పక్షులు, నీటిజంతువులు, అరుదైన తెల్లపులులు, జిరాఫీలు, ఖడ్గమృగాలు మొదలైన వాటిని వాటికి అనుకూలమైన పంజరాల్లో వుంచారు. రంగురంగుల పక్షులు, జంతువులు, పాములను కూడ చూడవచ్చు.

అపురూపమైన జంతువుల గురించి మన పాఠాల్లో వచ్చినప్పుడు మనం వాటిని చూసినందువల్ల సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ విహారయాత్ర మాకు విజ్ఞానంతోపాటు వినోదాన్నీ అందించింది. మీ బడిలో కూడా ఇలాంటి అవకాశం వస్తే మైసూరు వెళ్ళి, ఈ జంతు ప్రదర్శనశాలను చూసి వస్తే బాగుంటుంది. జాబు అందిన వెంటనే బదులు రాసేది.

ఇట్లు,
నీ స్నేహితురాలు
సరిత

చిరునామా
రమ్య. కె.
4వ తరగతి,
వివేకనగరం, తెలుగు పాఠశాల
బెంగళూరు - 560 047

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

క్షేమం = బాగుండటం

విహారం = ఇతర ప్రదేశాలకు వెళ్లడం

ప్రదర్శన = ఒక చోట చేర్చి చూపడం

విజ్ఞానం = బుద్ధి, తెలివితేటలు

వినోదం = ఆనందం

**2. కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబు రాయండి.**

1. దసరా సెలవుల్లో ఎక్కడికి వెళ్ళారు ?
2. మైసూరు లోని చూడదగిన ప్రదేశాలు ఏవి ?
3. విహారయాత్ర ఏమేమి అందించింది ?

©KTBS NOT TO BE REPUBLISHED

**3. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. నేను క్షేమం, నీవూ .................... అని తలుస్తాను.
2. జంతు ప్రదర్శనశాల పేరు .................... .
3. జంతువులను వాటికి అనుకూల మైన .................... వుంచారు.

**4. కింది పదాలకు బహువచనాలు రాయండి.**

యాత్ర ....................

ప్రదేశం ....................

పక్షి ....................

జంతువు ....................

అవకాశం ....................

**5. కింది పదాలతో సొంత వాక్యాల్లో రాయండి.**

1. జాబు -
2. ప్రదర్శన -
3. యాత్ర -
4. వినోదం -
5. విజ్ఞానం -

**6. కింది జాబులో లోపించిన భాగాన్ని సరైన పదాలతో పూరించండి.**

..........................
తేది......................

..................... ప్రీతికి,

నేను.................... గా ఉన్నాను....................................ఎలా ఉన్నావు? నేను పిన్నితో కలిసి......................... వెళ్లాను. అక్కడ పిన్ని.................. పెళ్ళి జరిగింది. పెళ్ళి................................ టీచరు. పెళ్ళికి................. వచ్చారు. మాకు........................ పెట్టారు. పెళ్ళి......................... జరిగింది. నీవు.......................ఎప్పుడు వస్తావు ?

నీ
.....................
.....................

**7. జాబులోని ప్రధాన భాగాలు కింద ఉన్నాయి. వాటిని సరైన వరుసలో పెట్టండి:**

ఊరి పేరు - సంతకం - తేదీ - చిరునామా - సంబోధన - విషయం - ముగింపు.

✤✤✤✤✤

@KTBS NOT TO BE REPUBLISHED

W6D5X5

# 13. మన పండుగలు (గేయం)

సంక్రాంతి పండుగ వచ్చింది
సంబరాలను తెచ్చింది
రంగవల్లులను దిద్దింది
కొత్త పంటలను ఇచ్చింది



కోయిల పాటతో వచ్చింది
ఉగాది పండుగ వచ్చింది
మామిడి కాయలు తెచ్చింది
ఉగాది పచ్చడి ఇచ్చింది.

రంజాన్ పండుగ వచ్చింది
అందరినొకటిగ చేసింది
సేమ్యా పాయసం తెచ్చింది
జగతికి తీపిని పంచింది.

@KTBS NOT TO BE REPUBLISHED



చిరు చిరు నవ్వుల దీపావళి
జిలుగు వెలుగుతో వచ్చింది
కొత్త కాంతులు తెచ్చింది
ఆనందం ఎంతో ఇచ్చింది.

క్రిస్‌మస్ పండగ వచ్చింది
బహుమతు లెన్నో తెచ్చింది
అతిథులు ఎందరో వచ్చారు
ఆనందాన్నీ పంచారు.

# అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

సంబరం = సంతోషం; రంగవల్లులు = ముగ్గులు; జగతి = ప్రపంచం; బహుమతి = కానుక;

**2. సరైన పదాలతో ఖాళీలను నింపండి.**

1. రంగవల్లులను .........................
2. కోయిల ......................... వచ్చింది.
3. జగతికి ...................... పంచింది.
4. చిరు చిరు ...................... దీపావళి.
5. ....................... ఎందరో వచ్చారు.

**3. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. రంగురంగు ముగ్గులు ఎప్పుడు వేస్తారు ?
2. ఉగాది పచ్చడి ఏరోజు చేస్తారు?
3. అందరినొకటిగ చేసే పండుగ ఏది ?
4. వెలుగుల పండుగ ఏది ?
5. క్రిస్‌మస్ పండుగ ఏమి తెస్తుంది ?

**4. జతపరచండి.**

| అ | ఆ | |
|---|---|---|
| 1. దీపావళి | సేమ్యా పాయసం | [ ] |
| 2. ఉగాది | బహుమతులు | [ ] |
| 3. సంక్రాంతి | వెలుగులు | [ ] |
| 4. క్రిస్‌మస్ | రంగవల్లులు | [ ] |
| 5. రంజాన్ | కోయిలపాట | [ ] |

©KTBS NOT TO BE REPUBLISHED

5. **కింది పదాలతో సొంతో వాక్యాలు రాయండి.**

1. సంబరం
2. బహుమతి
3. అతిథి

6. **వ్యతిరేక పదాలు రాయండి.**

1. వెలుగు ×
2. తీపి ×
3. కొత్త ×
4. ఆనందం ×
5. ఎక్కువ ×

7. **కింది గదుల్లోని అక్షరాలను పదాలుగా కూర్చండి.**

| | | | | |
|---|---|---|---|---|
| పం | రం | మి | యి | గ |
| మా | ఉ | ల | జా | డి |
| ది | కో | న్ | డు | గా |

1. మా .................
2. పం .................
3. కో .................
4. రం .................
5. ఉ .................

8. **పదం చివర వున్న అక్షరంతో మరొక పదం మొదలవుతుంది. వీటిని వరుసక్రమంలో కలపండి.**

| | | |
|---|---|---|
| సరదా → | రౌతు | గుడి |
| గుర్రం | దాగు | తిమ్మప్ప |
| రంగు | డింగరి | సంక్రాంతి |

9. **నీ గురించి ఐదు వాక్యాలు రాయి.**

NOT TO BE REPUBLISHED ©KTBS

# 14. సంఘసేవ

S2V2L5

విద్యార్థి దశ నుండే పిల్లలు చదువుతోపాటు సంఘసేవా కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొనాలి. బాలబాలికలు క్రమశిక్షణ, దేశభక్తి కల్గివుండటమేగాక, సంఘంలో కష్టాల్లో ఉన్నవారికి, పేదలకు తమ వంతు సేవలు చేయడానికి సర్వసంసిద్ధులై ఉండాలి. సంఘసేవ పట్ల ఆసక్తిగల విద్యార్థులు భవిష్యత్తులో ప్రజానాయకులై దేశాన్ని అన్నిరంగాల్లోనూ అభివృద్ధిలోకి తీసుకురాగలరు.



విద్యార్థి దశనుండే సంఘసేవా తత్పరతను బాల బాలికలకు అలవరచాలి. అప్పుడే వారు పెద్దయిన తర్వాత తమ సేవలను అందించడానికి వీలు కలుగుతుంది. సమాజానికి సేవ చేయాలనే శిక్షణ ఇవ్వడానికి విద్యార్థి దశ మంచిదని పెద్దల అభిప్రాయం.

విద్యార్థులలో సేవాభావాన్ని అభివృద్ధి చేయడానికై పాఠశాలల్లో స్కౌట్స్ మరియు గైడ్స్, ఎన్.సి.సి, సేవాదళం వంటివి ప్రవేశపెట్టబడ్డాయి. ఉత్సాహవంతులైన విద్యార్థులు వాటిలో సభ్యులుగా చేరవచ్చు. ప్రజలకు సేవచేయడంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. అప్పుడప్పుడు సంఘసేవా కార్యక్రమాల్లో పాల్గొనేటట్లుగా చూస్తారు.

© TS SCERT NOT TO BE REPUBLISHED

విద్యార్థులు అనేక విధాలుగా సంఘసేవ చేస్తూ జాతీయ అభ్యుదయానికి సహకరించవచ్చు. వీధులను శుభ్రంచేయడం, పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, శ్రమదానంతో చిన్న చిన్న పనులు చేయడం మొదలగు కార్యక్రమాలు చేయవచ్చు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల బాల బాలికల్లో ఆనందోత్సాహాలు, సంతృప్తి కలుగుతాయి. చదువురాని పెద్దలకు విద్య నేర్పవచ్చు. పట్టణాల్లో పోలీసులకు అవసరమైన సహకారం అందించవచ్చు. అంతేగాకుండా ఉత్సవాలు, ఊరేగింపులు, సభలు జరిగేటప్పుడు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని, ప్రజలకు అవసరమైన సేవ చేయవచ్చు. దీనివల్ల సంఘసేవ పట్ల సద్భావన ఏర్పడటమేగాక విద్యార్థుల్లో ఐకమత్యం, లౌకికతత్వం, బాధితులపట్ల దయాభావం, పరోపకారం మొదలైన సుగుణాలు ఏర్పడతాయి. తద్వారా విద్యార్థులకు ఉత్తమ నాయకత్వ లక్షణాలు కలుగుతాయి. విద్యార్థులకు దేశానికి తమవంతు సేవ చేశామనే సంతృప్తి కలుగుతుంది.

నేటి బాలలే రేపటి పౌరులు

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కింది పదాలను గట్టిగా చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| సంఘం | క్రమశిక్షణ | దేశభక్తి | భవిష్యత్తు | అభివృద్ధి |
| సమాజం | ఆశ్రయం | పాఠశాల | సభ్యులు | పరోపకారం |
| ఉత్సవం | ఊరేగింపు | స్వచ్ఛందం | ఐకమత్యం | లౌకికతత్వం |
| ఆనందోత్సాహం | | స్కౌట్స్ మరియు గైడ్స్ | | |

**2. కఠిన పదాలకు అర్థాలు.**

సమాజం = సంఘం

తత్పరత = పట్టుదల

ఆశయం = లక్ష్యం

| | | |
|---|---|---|
| అభ్యుదయం | = | అభివృద్ధి, ప్రగతి |
| పట్టణం | = | నగరం |
| స్వచ్ఛందంగా | = | సొంతంగా, ఎవరి ఒత్తిడి లేకుండా |
| సద్భావన | = | మంచి అభిప్రాయం |
| లౌకికతత్వం | = | కుల, మతభేదాలు లేని భావన |
| పరోపకారం | = | ఇతరులకు చేసే మేలు |

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. విద్యార్థి దశనుండే పిల్లలు ఏ ఏ కార్యక్రమాల్లో పాల్గొనాలి ?

..........................................................................................

2. ఎవరు దేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధిలోకి తీసుకురాగలరు ?

..........................................................................................

3. పెద్దలు ఏమి గమనించారు ?

..........................................................................................

4. సంఘసేవ వల్ల బాలబాలికలల్లో ఏమి కలుగుతాయి ?

..........................................................................................

5. ఎప్పుడు విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనాలి ?

..........................................................................................

6. సంఘసేవ వల్ల విద్యార్థుల్లో ఎటువంటి సుగుణాలు ఏర్పడతాయి ?

..........................................................................................

7. వేటి ద్వారా సంతృప్తి కలుగుతుంది ?

..........................................................................................

@KTBS NOT TO BE REPUBLISHED

**4. కింది ఖాళీలను పూరించండి.**

1. విద్యార్థి దశ .................పెద్దల అభిప్రాయం.
2. విద్యార్థులకు ప్రత్యేక ................. ఇస్తారు.
3. చదువురాని ................. విద్యను నేర్పవచ్చు.
4. బాలబాలికల్లో ఆనందోత్సాహాలు ................. కలుగుతాయి.
5. తమ వంతు సేవ చేశామనే ................. కలుగుతుంది.

**5. కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

మాదిరి: ఆసక్తి × నిరాసక్తి

మంచి ×

ఆనందం ×

తృప్తి ×

సద్భావన ×

**6. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. సంఘసేవ : ..........................................................
..........................................................
2. భవిష్యత్తు : ..........................................................
..........................................................
3. ఆశయం : ..........................................................
..........................................................
4. అభివృద్ధి : ..........................................................
..........................................................

@KTBS
NOT TO BE REPUBLISHED

5. ఆనందోత్సాహం ..........................................................

..........................................................

6. తృప్తి : ..........................................................

..........................................................

7. సహకారం : ..........................................................

..........................................................

8. సద్భావన : ..........................................................

..........................................................

9. నాయకత్వం: ..........................................................

..........................................................

@KTBS NOT TO BE REPUBLISHED

**7. కింది పదాలకు బహువచనాలు రాయండి.**

మాదరి: కార్యక్రమం - కార్యక్రమాలు

నాయకుడు - .................

భావం - .................

విద్యార్థి - .................

వీధి - .................

**8. విద్యార్థులకు సూచనలు.**

అ. స్కౌట్స్ మరియు గైడ్స్; ఎన్.సి.సి; సేవాదళంలో చేరండి.

ఆ. మీకు దగ్గర్లో జరిగే ఉత్సవాలు, ఊరేగింపులు, సభల్లో స్వచ్ఛందంగా పాల్గొని సంఘసేవ చేయండి.

# 15. వీరవనిత చెన్నమ్మ

M9P6J6



“మాది చిన్న సంస్థానమే కావచ్చు. మాకు మీకున్నంత పెద్ద సైన్యం లేకపోవచ్చు. ప్రాణాలైనా విడుస్తాం కాని మీ బానిసత్వం మాత్రం అంగీకరించం” ఈ మాటలు చదివి ధార్వాడ కలెక్టరు థేకరే నివ్వెరపోయాడు. తెల్లదొరకే చెమటలు పట్టించిన ఆ వీరనారి ఎవ్వరను కొన్నారు? కిత్తూరు రాణి చెన్నమ్మ ఆ వీరవనిత.

కిత్తూరు, కర్నాటక రాష్ట్రంలోని ధార్వాడ పట్టణానికి సమీపంలోవుంది. ఈస్టు ఇండియా కంపెనీ భారత దేశంలోని సంస్థానాల్ని ఏదో ఒక నెపంతో కబళించడమే ఆశయంగా భావించేది.

కిత్తూరు సంస్థానాధీశుడు శివలింగరుద్ర సర్జ. సంతానం లేక పోవడంతో, శివలింగప్ప అనే బంధువుల పిల్లవాణ్ణి దత్తు తీసుకొన్నాడు. ఈ సంగతి

తెలుసుకొన్న థేకరే దొర ఆదత్తు చెల్లదని కబురు చేశారు. కొద్ది రోజులకే రాజు మరణించాడు. కిత్తూరు రాణి చెన్నమ్మ కంపెనీ అధికారులతో దత్తు స్వీకారం గురించి రాయభారం జరిపింది. కాని తెల్లదొరలు ఒప్పుకోలేదు. 1824 అక్టోబరు 23వ తేదీన ఇంగ్లీషు సైన్యానికీ. కిత్తూరు సేనకు గొప్ప పోరు జరిగింది. ఆయుద్ధంలో తెల్లదొరలు ఓటమిని చవి చూశారు. అవమాన బాధతో కంపెనీ సైన్యం పెద్ద ఎత్తున డిశంబరు, 3, 4వ తేదీల్లో కిత్తూరు కోటను ముట్టడించింది.

వీరనారి చెన్నమ్మ తన సైన్యంతో ప్రాణాలకు తెగించి పోరాడింది, కాని తెల్లదొరల అపారమైన సైన్యం ముందు నిలవ లేక పోయింది. రాణి చెన్నమ్మ తెల్లదొరలకు చిక్కి, జైలు పాలైంది. సుమారు ఐదు సంవత్సరాల పాటు కారాగార శిక్ష అనుభవించింది. 1829, ఫిబ్రవరి 2వ తేదీన వీరనారి చెన్నమ్మ ప్రాణాలు వదిలింది.

రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యాన్ని ఎదిరించి నిలిచింది రాణి చెన్నమ్మ. వీరవనితగా చరిత్రలో నిలిచిపోయింది.

## అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| సంస్థానం | = | చిన్నరాజ్యం |
| వనిత | = | స్త్రీ |
| చెమటలుపట్టించుట | = | భయపెట్టుట |
| కబళించుట | = | మింగుట, ఆక్రమించుట |
| ముట్టడించు | = | నాలుగువైపుల నుంచి చుట్టుముట్టుట |
| కారాగారం | = | జైలు, చెరసాల |

@KTRS NOT TO BE REPUBLISHED

2. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.

1. ప్రాణాలు విడుస్తాం కాని ................. అంగీకరించం.
2. కిత్తూరు ................. రాష్ట్రంలో ఉంది.
3. వీరనారి చెన్నమ్మ తన ................. తో ప్రాణాలకు తెగించి పోరాడింది.
4. రవి అస్తమించని ................. సామ్రాజ్యం

3. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. థేకరే ఎవరు ?
2. కిత్తూరు సంస్థానాధీశులు ఎవరు ?
3. దత్తత తీసుకున్న పిల్లవాని పేరేమి ?
4. ఏ తేదీల్లో కిత్తూరు కోటను ముట్టడించాయి ?
5. బ్రిటిష్ సేనల వీరనారి చెన్నమ్మ ఎన్ని సంవత్సరాలు కారాగారంలో ఉండెను?

©KTBS NOT TO BE REPUBLISHED

4. కింది పదాల్ని వాడి, సొంత వాక్యాలు రాయండి.

1. చెమటలు పట్టుట: ..............................................................
2. కబురు చేయుట: ..............................................................
3. అపారమైన : ..............................................................
4. సామ్రాజ్యం : ..............................................................

5. కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. పెద్ద ×
2. బానిసత్వం ×
3. ఓటమి ×
4. అస్తమించడం ×

6. వచనాలు మార్చండి.

మాదిరి: రోజు - రోజులు

సైన్యం -

రాణి -

దొర -

కోట -

7. జతపరచండి.

| అ | ఆ |
|---|---|
| 1. వీరనారి | థేకరే |
| 2. కలెక్టర్ | శివలింగ రుద్రసర్జ |
| 3. సంస్థానాధీశుడు | శివలింగప్ప |
| 4. దత్తపుత్రుడు | చెన్నమ్మ |

✤✤✤✤✤

©KTBS NOT TO BE REPUBLISHED

# 16. సాహస బాలుడు

Z3Y2T8

ఆంధ్రప్రదేశ్‌లో ఆకుల శ్రీకాంత్ అనే అబ్బాయి ఉన్నాడు. అతడు లక్ష్మీకాంతమ్మ, సమ్మారావుల మురిపాల కొడుకు. ఇతనికి క్రికెట్ ఆడడం, ఈదడం ఇష్టమైన పనులు. అరుణ్, అనిల్, సందీప్‌లు అతని మిత్రులు.

ఒక రోజు శ్రీకాంత్ మరో స్నేహితుడు కలిసి వాళ్ళుండే కాలనీలో క్రికెట్ ఆడుతున్నారు. ఆట ఆసక్తికరంగా వున్న సమయంలో సందీప్ పరుగెత్తుతూ వచ్చాడు. "అరుణ్, అనిల్‌లు కాలువలో పడి పోయారు" అని కంగారుగా చెప్పాడు.



@KTBS NOT TO BE REPUBLISHED

సందీప్ మాటలు విన్న శ్రీకాంత్ వెంటనే వేగంగా పరుగెత్తుతూ కాలువ గట్టుకు వెళ్ళాడు. అక్కడ చాలామంది మనుషులు గుమిగూడి చూస్తున్నారు. శ్రీకాంత్ ఇంకా ముందుకు వెళ్ళి చూశాడు. ఉధృతంగా వున్న కాలువ

ప్రవాహంలో అరుణ్, అనిల్‌లు కొట్టుకుపోతున్నారు. వారిలో ఒకరి తల్లి "రక్షించండి, రక్షించండి" అని కేకలు వేస్తోంది. వెంటనే శ్రీకాంత్ ముందూ వెనుకా చూడకుండా కాలువలోకి దభాలున దూకాడు. ఆ ప్రవాహంలో కొట్టుకు పోతున్న వాళ్ళ దగ్గరకు వెళ్ళాడు. అతికష్టం మీద ఆ ఇద్దరిలో ఒకరిని పట్టుకొని ఒడ్డుకు చేర్చగలిగాడు. మరో అబ్బాయి మరింత దూరంగా కొట్టుకొని పోయాడు. నీటి ప్రవాహంలో ఈదుతున్న శ్రీకాంత్ అలసిపోయాడు. అయినా పట్టుదలతో ఈదుకుంటూ కొట్టుకొని పోతున్న ఆ రెండో అబ్బాయి వద్దకు చేరి అతణ్ణి కూడా ఒడ్డుకు చేర్చాడు.

ఇంతలో వారి బడిలో పని చేసే ఒక ఉపాధ్యాయుడు అక్కడికి వచ్చారు. ఆ బాలునికి ప్రథమ చికిత్స చేసి దగ్గరలోవున్న ఆసుపత్రిలో చేర్చాడు. అప్పటికే అక్కడ గుమిగూడిన వారందరూ, శ్రీకాంత్ చేసిన సాహసాన్ని మనసారా మెచ్చుకొన్నారు. శ్రీకాంత్ చేసిన సాహసకార్యం ఆ నోట ఈ నోట పడి చివరకు భారత ప్రభుత్వానికి చేరింది. శ్రీకాంత్ చూపిన ధైర్య సాహసాలను మెచ్చి ఆ బాలునికి జాతీయ సాహస బాలల పురస్కారాన్ని ప్రకటించింది. ఆ బహుమానాన్ని దేశరాజధాని ఢిల్లీలో "రిపబ్లిక్ దినోత్సవం" నాడు అందుకొన్నాడు. ఇది శ్రీకాంత్ జీవితంలో మరిచి పోలేని సంఘటన.

బాలలూ! మీరు కూడా ఆపదలో చిక్కుకున్న వాళ్లను ధైర్యసాహసాలతో, వివేకంతో కాపాడే ప్రయత్నం చేస్తారుగా!

NOT TO BE REPUBLISHED ©KTBS

## అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| మురిపెం | = | ప్రియం, ఇష్టం |
| స్నేహితులు | = | మిత్రులు |
| సాహసం | = | ధైర్యం |
| కేకలు | = | అరుపులు |

| | | |
|---|---|---|
| ప్రథమ చికిత్స | = | ప్రమాదం జరిగినపుడు మొదట చేసే వైద్యం |
| గుమికూడు | = | గుంపుగాచేరు |
| పురస్కారం | = | బహుమానం |
| రిపబ్లిక్ దినోత్సవం | = | జనవరి 26న జరిగే జాతీయ పండుగ. |

**2. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. సాహస బాలుని పేరు ..........................
2. అరుణ్, అనిల్ .......................... లో పడిపోయారు.
3. శ్రీకాంత్‌కు భారత ప్రభుత్వం .......................... ప్రకటించింది.
4. ఉపాధ్యాయుడు వారికి .......................... చేశాడు.
5. శ్రీకాంత్ స్నేహితులు ................, ................, ................

**3. కింది ప్రశ్నలకు ఒక్కమాటలో జవాబు రాయండి.**

1. శ్రీకాంత్ తల్లితండ్రుల పేర్లు తెలుపండి.
2. శ్రీకాంత్‌కు ఇష్టమైన పనులేవి?
3. శ్రీకాంత్ స్నేహితుల పేర్లు తెలుపండి.
4. కాలువలో పడిపోయిన వాళ్ళెవరు?
5. భారత ప్రభుత్వం శ్రీకాంత్‌కు ఏ బహుమతి ఇచ్చింది ?

**4. కింది వాక్యాల్లోని 'సర్వ నామ' పదాలను గుర్తించండి.**

1. శ్రీకాంత్ స్నేహితుడు అనిల్. <u>అతడు</u> కాలువలో పడిపోయాడు.
2. వారిలో ఒకరిని రక్షించాడు.
3. వారంతా ఆడుకుంటున్నారు.
4. ఆయన వారికి ప్రథమ చికిత్స చేశాడు.
5. అతని తల్లి లక్ష్మీకాంతమ్మ.

© KTBS NOT TO BE REPUBLISHED

**5. ఈ పదాల్ని అక్షరాల్ని సరైన వరుసలో రాయండి.**

ఉదా: చిత్సకి - చికిత్స

1. ప్రత్వంభు - ..........................
2. సాంసహ - ..........................
3. పాలరశా - ..........................
4. ఆదప - ..........................
5. జాయతీత - ..........................

**6. కింది పదాల వచనాలు మార్చండి.**

1. కాలువలు ..........................
2. బహుమతి ..........................
3. ప్రవాహాలు ..........................
4. గొయ్యి ..........................

**7. కింది పదాలను అకారాది క్రమంలో రాయండి.**

1. ఉత్సాహం
2. ఆట
3. అక్కడ
4. ఇతరులు
5. ఒకరోజు

**8. కింది ప్రశ్నలకు 3 లేదా 4 వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. శ్రీకాంత్ కాలువలో ఎందుకు దూకాడు ?
2. ఉపాధ్యాయుడు ఏ విధంగా సహాయం చేశాడు ?
3. శ్రీకాంత్ బహుమానాన్ని ఏ రోజు ఎక్కడ అందుకున్నాడు ?

@KTBS NOT TO BE REPUBLISHED

# 17. భవిష్యత్తు నేతలం (గేయం)

N8X1E6

భారతమాతకు బిడ్డలమూ - మేం
భారత భాగ్య విధాతలమూ ||
భారత భాగ్యవిధాతలమూ - మేం
భవిష్యత్తులో నేతలమూ || భారత||



@KTBS
NOT TO BE REPUBLISHED

భరతభూమిలో పుట్టామూ
భారత నీరమె గ్రోలామూ
భారత వాయువె పీల్చామూ
భరత దేశమునెనె పెరిగామూ
భరత భూమి సేవించెదమూ - మేం
భవిష్యత్తు నిర్మించెదమూ || భారత||

హిందువులైనా ముస్లిములైనా
సిక్ఖులయిన మరి క్రైస్తవులైనా
భారతమ్మయే మాయమ్మా
అన్నదమ్ములే అందరమూ

అమ్మకు సేవలు చేస్తాము - మేం
ఆనందంగా ఉంటాము
భారతభూమిని కీర్తిస్తాం
భారత కేతన మెగ రేస్తాం
శక్తిసాహసం చూపిస్తాం
స్వర్గభూమిగా మార్చేస్తాం

దేశం కొరకే జీవిస్తాం - మేం
దేశం కొరకే శ్రమియిస్తాం || భారత||

-సమతారావు

@KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| విధాతలు | = | భవిష్యత్తును తీర్చిదిద్దువారు |
| భవిష్యత్తు | = | రాబోయే కాలం |
| నేతలు | = | నాయకులు |
| నీరము | = | నీళ్లు |
| గ్రోలాము | = | తాగాము |
| వాయువు | = | గాలి |
| నిర్మించుట | = | కట్టుట |
| కీర్తించుట | = | పొగడుట |

| | | |
|---|---|---|
| కేతనం | = | పతాకం, జెండా |
| జీవించుట | = | బతుకుట |
| శ్రమించు | = | కష్టపడు |

**2. కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| భూమి | × | సాహసం | × |
| పెరుగుట | × | స్వర్గం | × |
| కీర్తి | × | | |

**3. ఈ గేయం లోని ఖాళీలను నింపండి.**

భరత భూమిలో పుట్టాము

.........................................

పిల్లామూ అందరమూ

భారతమ్మయే మాయమ్మ

.........................................

**4. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. భారతమాత బిడ్డలు దేశానికి ఏమవుతారు ?
2. భారతమాత బిడ్డలు ఒకరికొకరు ఏమవుతారు ?
3. భారతీయులు దేనిని ఎగరేస్తారు ?
4. బిడ్డలు భారత దేశాన్ని ఏవిధంగా మార్చేస్తాతి

**5. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. బిడ్డలు  2. నేత  3. దేశం  4. భవిష్యత్తు

@KTBS NOT TO BE REPUBLISHED

**6. కింది పదాల్ని సరి చేసి, రాయండి.**

1. వి త ధా లు ..................................
2. ము దే శ ..................................
3. భా త ర శం దే ..................................
4. ని చు ర్మిం ..................................

**7. అక్షరాలను కలిపి చదవండి, రాయండి.** ఉదా: రాత

1. ........................ రా త నే
2. ........................ మా ధా
3. ........................

**8. ఈ పండుగలను ఏమతస్థులు ఆచరిస్తారో రాయండి.**

సంక్రాంతి, రంజాన్, క్రిస్‌మస్, దీపావళి

**9. జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
| 1. భారత భాగ్య | చేస్తాము |
| 2. అన్నదమ్ములే | మార్చేస్తాం |
| 3. అమ్మకు సేవలు | అందరమూ |
| 4. స్వర్గభూమిగా | విధాతలము |

**10. ఉపాధ్యాయులకు సూచనలు.**

1. పిల్లలతో గేయాలు పాడించాలి.
2. ప్రసిద్ధ నాయకుల పేర్లు తెలిపి, వారి చిత్రపటాల్ని చూపించండి.

✤✤✤✤✤

@KTBS NOT TO BE REPUBLISHED

# 18. శిబి చక్రవర్తి

Q7A3F9

(శిబి చక్రవర్తి తోటలో కూర్చొనియుండగా ప్రక్కనే మంత్రి నిలబడియుండెను. అంతలో డేగచే తరుమబడుతున్న ఒక పావురం వచ్చి శిబి చక్రవర్తి తొడపై వాలుతుంది).



©KTBS NOT TO BE REPUBLISHED

పావురం : మహారాజా! రక్షించండి, రక్షించండి! దీనుల పాలిట దేవుడైన మీరు ఈ ప్రమాదం నుండి నన్ను రక్షించండి.

శిబి : పావురమా! నీవు భయపడవద్దు. నిన్ను రక్షించే భారంనాది. [పావురాన్ని తన చేతిలోనికి తీసుకుని, ప్రేమగా దాని రెక్కలు నిమురుచుండగా, ఒక డేగవచ్చి శిబి చక్రవర్తి ముందు వాలుతుంది].

డేగ : రాజా! నేను చాలా ఆకలితో ఉన్నాను. ఈ పావురాన్ని విడిచిపెట్టండి. నా ఆకలి తీర్చుకోవాలి.

శిబి : డేగా! నీకు కావలసినంత మాంసం ఇస్తాను. అది తిని ఆకలి తీర్చుకొనుము. దయతో ఈ పావురాన్ని విడిచిపెట్టండి.

డేగ : రాజా! పావురం నాకు సహజమైన ఆహారం. నాకు ఇప్పుడు తినడానికి వేరే మాంసం లేదు.

శిబి : డేగా! నేను దీనిని కాపాడతానని మాట ఇచ్చాను కావున దీనిని విడిచిపెట్టు. నీ ఆకలి తీరడానికి నీవు ఏమి కోరిననూ ఇచ్చెదను.

డేగ : నాకు ఆకలి ఎక్కువ అవుచున్నది. నా నోటి దగ్గరి ఆహారం చెడగొట్టడం నీకు న్యాయం కాదు.

శిబి : డేగా! నా శరీరంలోని మాంసాన్ని అయినా ఇచ్చి, నీ ఆకలితీర్చెదను. కాని ఈ పావురాన్ని మాత్రం విడిచిపెట్టను.

డేగ : రాజా! నీవు మాట తప్పనివాడివైతే, ఈ పావురంతో సరి తూగే మాంసాన్ని నీ శరీరం నుండి కోసి ఇవ్వండి.

శిబి : అలాగే, నా శరీరం నుండి కోసి మాంసం ఇస్తాను.

(శిబి చక్రవర్తి ఒక త్రాసును తెప్పించి, అందులో పావురం ఒకవైపు ఉంచి, మరోవైపు తన శరీరంలోని మాంసాన్ని కోసి పెట్టగా, ఎంత మాంసం వేసిననూ, త్రాసు పావురంవైపే మొగ్గు చూపుచుండెను).

శిబి (ఆశ్చర్యంగా!) నా శరీరంలోని మాంసమంతా కోసి త్రాసులో వేసిననూ పావురమే బరువుగా నున్నది. ఏమిటీ విచిత్రం! ఇక నేనే త్రాసులో కూర్చొందును. (శిబి త్రాసులో కూర్చొనును).

డేగ : మహారాజా నీ సాహసానికి, ఔదార్యానికి మిక్కిలి సంతోషించాను. ఇదిగో నిజం చెప్పుతున్నాను. ఈ పావురం అగ్నిదేవుడు, నేను ఇంద్రుడను. నీదాన గుణాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికే నిన్ను ఈ విధంగా పరీక్షించాం!

NOT TO BE REPUBLISHED ©KTBS



@KTBS NOT TO BE REPUBLISHED

(ఇంద్రుడు, అగ్నిదేవుడు నిజరూపాలతో నిలబడి, శిబి శరీరాన్ని తమచేతులతో తాకారు. వెంటనే శిబికి మునుపటి రూపం వచ్చింది).

శిబి : (సంతోషంగా) దేవతలారా! మీకు నా శతకోటి వందనాలు!

ఇంద్రుడు,
అగ్ని : రాజా! నీ శరీరం మునుపటి కంటే ప్రకాశవంతంగానూ, శక్తిమంతంగానూ అగుగాక!

శిబి : (వినయంతో) కృతజ్ఞుడను స్వామి!

ఇంద్రుడు,
అగ్ని : రాజా! మేం నీ త్యాగానికి లోనైనాం. ఏమి కావలెనో కోరుకోండి.

శిబి : నా మనస్సు ఎల్లప్పుడూ ధర్మమార్గాన్ని తప్పకూడదని అనుగ్రహించండి స్వామి!

ఇంద్రుడు,
అగ్ని : అలాగే!

(దేవతలిద్దరు మాయమయ్యారు).

## అభ్యాసాలు

**1. కింది పదాలను గట్టిగా చదవండి.**

| | | | |
|---|---|---|---|
| చక్రవర్తి | సింహాసనం | పావురం | డేగ |
| రక్షించండి | ఆకలి | సహజమైన | చెడగొట్టడం |
| మాంసం | సరితూగు | త్రాసు | విచిత్రం |
| సాహసం | అగ్నిదేవుడు | ఇంద్రుడు | ప్రపంచం |
| కృతజ్ఞుడు | త్యాగం | ధర్మమార్గం. | |

© KTBS NOT TO BE REPUBLISHED

**2. కఠిన పదాలకు అర్థాలు.**

రక్షించండి = కాపాడండి

దీనులు = కష్టాల్లో ఉన్నవారు

నిమురు = దువ్వు

సరితూగు = సరిపడు

త్రాసు = తక్కెడ

సాహసం = ధైర్యం

ఔదార్యం = ఏది అడిగినను ఇచ్చే గుణం

ధర్మమార్గం = మంచినడవడిక

**3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. శిబి పావురానికి ఏమని అభయమిచ్చాడు ?

జ ..............................................................................................

2. డేగ శిబి చక్రవర్తితో ఏమన్నది ?

జ ..............................................................................................

3. శిబి డేగకు ఏమని జవాబిచ్చాడు ?

జ ..............................................................................................

4. శిబి త్రాసులో కూర్చోవడానికి కారణమేమి ?

జ ..............................................................................................

5. డేగ, పావురాల నిజరూపాలు తెల్పండి.

జ ..............................................................................................

6. శిబి చక్రవర్తి దేవతలను ఏమి కోరుకున్నాడు ?

జ ..............................................................................................

**4. కింది ఖాళీలను పూరించండి.**

1. ఒక పావురం వచ్చి శిబి చక్రవర్తి ...................... వాలుతుంది.
2. రాజా నేను చాలా ...................... ఉన్నాను.
3. రాజా పావురం నాకు ...................... ఆహారం.
4. డేగా నేను దీనిని కాపాడతానని ...................... ఇచ్చాను.
5. దేవతలారా మీకు నా ........................... వందనాలు.

@KTBS NOT TO BE REPUBLISHED

**5. జతపరచండి.**

| అ | ఆ | |
|---|---|---|
| 1. దీనుల పాలిటి | విచిత్రం | [ ] |
| 2. ఈ పావురాన్ని | సరితూగు మాంసం | [ ] |
| 3. ఈ పావురంతో | దేవుడు | [ ] |
| 4. ఏమిటీ | మాయమయ్యారు | [ ] |
| 5. దేవతలిద్దరు | విడిచిపెట్టండి | [ ] |

**6. కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

మాదిరి: కూర్చొను × నిల్చొను

ప్రేమ ×

దయ ×

**7. కింది వాటికి ఏకవచనాలు రాయండి.**

మాదిరి: చక్రవర్తులు - చక్రవర్తి

పావురాలు - ..........................

డేగలు - ..........................

అవసరాలు - ..........................

శరీరాలు - ..........................

త్రాసులు - ..........................

దేవతలు - ..........................

**8. కింది పదాలను వాడి సొంత వాక్యాలు రాయండి.**

1. సింహాసనం : ..........................................................
2. ఆకలి : ..........................................................
3. సహజమైన : ..........................................................
4. మాట తప్పని : ..........................................................
5. బరువు : ..........................................................
6. సాహసం : ..........................................................
7. ఔదార్యం : ..........................................................

**9. విద్యార్థులకు సూచన: మరి కొన్ని నీతికథలు సేకరించండి.**

© KTBS NOT TO BE REPUBLISHED

# 19. మంచి మిత్రులు

P2X7A8

శ్రీకృష్ణుడు, కుచేలుడు బాల్య స్నేహితులు. వాళ్ళిద్దరూ సాందీపుడనే గురువు వద్ద విద్య నేర్చుకున్నారు. కుచేలుడు దరిద్రుడు. దానికితోడు ఏడుగురు సంతానం. చినిగిన గుడ్డలే తప్ప విడిచికట్టుకోవడానికి మరోజత గుడ్డలు కూడాలేవు. పిల్లలకు కడుపు నిండా ఆహారం పెట్టలేక పోయాడు.

అతని భార్య సుశీల. అనుకూలవతి, ఒకరోజు భర్తతో ''స్వామీ, మీ బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని దర్శనం చేసుకొని మన దరిద్రం గురించి చెప్పండి.'' అని చెప్పింది. సరేనని రాజదర్శనానికి వట్టిచేతులతో వెళ్ళకూడదు గదా! భార్య ఇల్లంతా గాలించి మూడు గుప్పెళ్ళ అటుకులు తెచ్చి మూటకట్టి ఇచ్చింది. కుచేలుడు ద్వారకకు బయలుదేరాడు.

NOT TO BE REPUBLISHED @ KTBS



కుచేలుడు వచ్చాడని తెలియగానే శ్రీకృష్ణుడు వచ్చి సగౌరవంగా ఆహ్వానించాడు. తన భార్యలతో సహా తానూ సేవలు చేశాడు. కుశల ప్రశ్నల తర్వాత శ్రీకృష్ణుడు ''మిత్రమా! తినుటకు నాకేమి తెచ్చావు''? అని అడిగాడు. కుచేలుడు అటుకులమూట వైపు చూసి సిగ్గు పడ్డాడు. శ్రీకృష్ణుడు ''ఆ భుజం మీద మూట ఏమిటి? తొందరగా ఇయ్యి'' అంటూ మూట విప్పి చూశాడు.

మిత్రుడు తెచ్చిన అటుకులను చూసి మురిసిపోతూ గబగబా రెండు పిడికెళ్ళుతిని, మిగిలినవి భార్యలకు ఇచ్చాడు. ఆరోజంతా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడిపారు. మర్నాడు కుచేలుడు తనగ్రామానికి బయలుదేరాడు. కొంత దూరం వెళ్ళాక ఈలోకంలోకి వచ్చాడు. అసలు మిత్రునివద్దకు వచ్చిన పని ఇప్పటికి గుర్తుకు వచ్చింది. ''సాయం అడుగుదామని మర్చిపోయాను. ప్చ్....పోనీలే ఎవరికి ఎంత ప్రాప్తమో అంతే!'' అనుకుంటూ నిట్టూరుస్తూ గ్రామం చేరాడు.



NOT TO BE REPUBLISHED @KTBS

కుచేలుడు తన పల్లెలో కాలుమోపాడు. కాని అతని ఇల్లు కనబడలేదు. ఇల్లు వుండాల్సిన చోట అందమైన భవనం, పూలతోట, పనిమనుషులు కనపడ్డారు. సేవకులు వచ్చి కుచేలున్ని ఇంటిలోనికి ఆహ్వానించారు. భార్య ధగధగా మెరిసే నగలతో నవ్వుతూ ఎదురయ్యింది. కుచేలుడు "ఏమిటిదంతా? ఆశ్చర్యంగావుంది" అని అడిగారు "మీ మిత్రుడిదయ స్వామి" అని చెప్పింది.

కుచేలుడి హృదయం కృతజ్ఞతతో పులకరించింది. "తండ్రీ! నిన్ను ఏసాయం అడగలేదని బాధపడ్డానేగాని అడగకుండానే అన్నీ ఇచ్చేఅమృత మూర్తివని గుర్తించ లేక పోయాను" అంటూ మనసులోనే జోహార్లు అర్పించాడు. కుచేలుడు పిల్లాపాపలతో, వూర్లో పదిమందికీ తలలోనాలుకగా జీవించసాగాడు.

(పేదల కోసం ఎవరి హృదయం ద్రవిస్తుందో అతడే పరమాత్ముడు)

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

1. దరిద్రుడు = బీదవాడు
2. దర్శనం = చూడటం
3. నిట్టూర్పు = బాధతో గట్టిగా వూపిరి వదలుట
4. జోహార్లు = కృతజ్ఞతతో నమస్కరించుట

**2. కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. పిల్లలకు కడుపునిండా ...................... పెట్ట లేక పోయాడు.
2. రాజదర్శనానికి ...................... చేతులతో వెళ్ళకూడదు.
3. కుచేలుడు ...................... వైపు చూసి సిగ్గుపడ్డాడు.
4. భార్య ధగధగా మెరిసే నగలతో నవ్వుతూ ......................

**3. కింది పదాలకు పర్యాయ పదాల్ని రాయండి.**

1. మిత్రుడు :
2. జ్ఞాపకం :
3. ఆహారం :

**4. కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

1. మిత్రుడు ×
2. నవ్వు ×
3. దరిద్రుడు ×
4. కృతజ్ఞత ×
5. అనుకూలం ×

**5. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. గురువు :
2. మిత్రుడు :
3. జోహార్లు :
4. తలలోనాలుక :

**6. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కుచేలుడు, శ్రీకృష్ణుడు ఎవరి వద్ద విద్యనేర్చుకున్నారు?

   ............................................................................

2. కుచేలునికి ఎంతమంది సంతానం?

   ............................................................................

3. కుచేలుని భార్యపేరేమి?

   ............................................................................

4. కుచేలుడు శ్రీకృష్ణునికి ఏమి కానుక తీసుకెళ్ళాడు?

   ............................................................................

5. కుచేలుడు మిత్రుని వద్దకు ఎందుకు వెళ్ళాడు?

   ............................................................................

6. కుచేలుడు ఎవరికి జోహార్లు అర్పించాడు?

   ............................................................................

© KTBS NOT TO BE REPUBLISHED

**7. కింది మాటలు ఎవరు, ఎవరితో అన్నారు ?**

1. శ్రీకృష్ణుని దర్శనం చేసుకొని మన దరిద్రం గురించి చెప్పండి.
2. మిత్రమా! నాకేమి తెచ్చావు ?
3. ఆ భుజం మీద మూట ఏమిటి?
4. ఏమిటిదంతా ఆశ్చర్యంగావుంది!

**8. కింది పదాలకు వచనాలు రాయండి.**

మిత్రుడు ...................

................... భార్యలు

................... గురువులు

గ్రామం ...................

@KTBS
NOT TO BE REPUBLISHED

**9. కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1. నాకు పెరుగు అంటే ఇష్టం ............................

   ఎరువు వేస్తే మొక్క బాగా పెరుగు తుంది ............................

2. తాతకు తేలు కుట్టింది ............................

   బెండు నీటిలో తేలుతుంది ............................

3. ఎలుక కలుగులో దూరింది ............................

   చెట్లు పెంచితే మేలు కలుగుతుంది ............................

✤✤✤✤✤

# పద సంపద

అ

అతిథి
అద్దం
అభిప్రాయం
అభివృద్ధి
అమరులు
అమృతం
అరబ్బీ
అర్పణ
అలహాబాదు
అల్లుడు
అసూయ

ఆ

ఆకాశం
ఆడంబరం
ఆధునికం
ఆపద
ఆభరణం
ఆరోగ్యం
ఆస్థానం
ఆసుపత్రి
ఆశ్చర్యం
ఆహారం

ఇ

ఇతరులు
ఇంద్రుడు

ఉ

ఉగాది
ఉత్తమం
ఉత్తరువు
ఉత్సవం
ఉధృతం
ఉపకారం
ఉపాధ్యాయుడు

ఊ

ఊరు
ఊరేగింపు

ఎ

ఎక్సరే
ఎగతాళి
ఎంపిక
ఎలక్ట్రానిక్
ఎలుగు
ఎల్లప్పుడు

ఏ

ఏడుప్పు

ఒ

ఒడ్డు

ఔ

ఔదార్యం

క

కంచు
కర్మాగారం
కారాగారం
కార్యక్రమం
క్రమశిక్షణ
కీర్తిశేషులు
క్రిస్‌మస్
కృషి
కవ్వం

ఖ

ఖరము

గ

గజశాల
గరిట
గర్వం
గాలివాన
గుమికూడుట
గువ్వ
గొలుసు
గోడ
గోవు

ఘ

ఘనచరిత్ర

చ

చప్పుడు
చాతుర్యం
చికిత్స
చిరునవ్వు
చీమలు
చెత్తా
చింత

జ

జంతువులు
జగతి

@KTBS NOT TO BE REPUBLISHED

జవహార్
జాతీయం
జిరాఫీ
జీవితం

**డ**

డేగ

**ఢ**

ఢిల్లీ

**త**

తెలుపు
తేనెపట్టు
తేలు

**ద**

దర్శనం
ద్వారక
దినోత్సవం
ద్వేషం

**న**

నక్క
నవంబర్
నిగ్రహించు
నిర్ణయం
నిర్లక్ష్యం
నీరము
నేస్తం
న్యాయం
న్యాయశాస్త్రం

**ప**

పుట్టినరోజు
పూర్వీకులు
ప్రకటన
ప్రత్యేకం
ప్రథమ చికిత్స
ప్రధాన మంత్రి

**ఫ**

ఫలితం

**బ**

బలవంతుడు
బహుమతి
బానిసత్వం
బొమ్మ
బోధన
బ్రతుకు
బృందం

**భ**

భవనం
భవిష్యత్తు
భాగం
భాగ్యం
భారతం
భార్య

**మ**

మంతనాలు
మాష్టారు
మూర్ఖుడు
మౌస్

**ర**

రంగులు
రంజాన్
రత్నహారం
రక్షించు
రాచరికం
రాజసం
రాష్ట్రం
రిజర్వేషన్

**ల**

లక్షణం

**వ**

వడ్డించు
వనిత
వన్యం
వికటకవి
విజ్ఞానం
విచిత్రం
విద్యార్థి
విధాత
విశేషం
వైద్యుడు
వైద్యం
వ్యక్తిగతం
వ్యాధి

**శ**

శస్త్ర చికిత్స
శాస్త్రి
శిక్ష
శుభ్రత

**స**

సంగమం
సంఘటన
సజ్జనుడు
సబర్మతి
సాధన
సామాన్యుడు
సంతోషం
స్వాతంత్ర్యం

**హ**

హిందువు
హాజరు
హార్డ్‌వేర్
హృదయం

**క్ష**

క్షేమం

✤✤✤✤✤

@KTBS NOT TO BE REPUBLISHED